Roll No. 202925067009 57928 [Total No. of Pages : 3

1*01TEL20

B.A./B.Com./B.Sc./B.Sc.(H&HA)/B.B.A./B.C.A. DEGREE EXAMINATIONS, JULY - 2021

(Examination at the end of First Semester)

GENERAL TELUGU

Pracheena Telugu Kavithvam

(Regulation 2020-21)

Time : 3 Hours

Maximum Marks : 75

I. ఈ క్రింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థము వ్రాయండి. (8)

అ) బహుధన ధాన్య సంగ్రహము బాణశరాసనయోధ వీరసం
గ్రహము నిరంతరాంతరుద కంబులు ఘాసర సేంధనేఘసం
గ్రహము ననేక యంత్రములుఁ గల్గి యసాధ్యములై ద్విషద్భయా
వహ లగుచుండ నొప్పునె భవత్పరిరక్ష్యములైన దుర్గముల్.

ఆ) ఆరూఢ ప్రతిమాన విక్రమ కళాహంకార తేజోనిధిన్
శ్రీరామున్ సుగణాభిరాముఁ దెగడన్ జేకొన్న నిన్నాజిలో
దారన్ దొంగిలి తంచు నిష్ఠురగతిన్ దండించి ఖండింప ము
న్నీ రెట్టైనను దాఁటివచ్చు నలుకన్ నేఁడెల్లి శాంతింపుమా.

II. క్రింది వానిలో **ఒక** పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. (3)

అ) జలజ భవాండ మంతయును ------- సంహరించెదన్.

ఆ) రాజ గృహంబు కంటె ------ చేయగన్.

III. ఈ క్రింది వానిలో **నాల్గింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. (4×3=12)

1. వార్తయందు జగము వర్తిల్లు చున్నది.
2. పట్టి తెచ్చెద వడి నన్ను బనుపుదేవ!
3. కలుము లెడరైన నేమియు నిలువవు.
4. బ్రతికితిమి మీ కరుణన్.
5. కీర్తి యొక్కటి భువి ఖిలముగాకుండు.
6. దానవులను గెలువ నరుల తరమే జగతిన్.

**IV.** క్రింది ప్రశ్నలలో **నాల్గింటికి** సంగ్రహంగా సమాధానం వ్రాయండి. (4×3=12)

1. ఉద్యోగుల పట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెల్పండి.
2. దక్షుని కోసం వెదకుచు ప్రమథనాథులు చేసిన పనులేవి?
3. ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం ఎందుకు చేశాడు?
4. బాలచంద్రుని చూచి నలగామరాజు సైన్యం భయపడిన విధం ఎట్టిది?
5. తనను నిందించిన సీతను రావణుడు బెదిరించిన విధమెట్టిది?
6. త్రిజట తన స్వప్నాన్ని గురించి తోటి కావలి కత్తెలతో ఏమని చెప్పింది?

**V.** క్రింది వ్యాస ప్రశ్నలలో **మూడింటికి** సమగ్రంగా సమాధానాలు వ్రాయండి. (3×8=24)

1. నారదుడు ధర్మరాజునకు చెప్పిన రాజనీతిని సంగ్రహంగా తెల్పండి.
2. దక్షయజ్ఞం పాఠ్యభాగ కథను వ్రాయండి.
3. ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి.
4. పలనాటి యుద్ధంలో బాలచంద్రుని యుద్ధ కేశలాన్ని వర్ణించండి.
5. రావణుడు మదనాతురుడై సీతతో పలికిన మాటలేవి?
6. సీతారావణ సంవాదం' ఆధారంగా మొల్ల కవితారీతులు వ్రాయండి.

**VI.** అ) క్రింది వానిలో **నాల్గింటిని** విడదీసి, సంధి కార్యములు తెల్పండి. (4×1=4)

1. ధర్మార్థములు
2. వాగువోలె
3. సమరోర్వి
4. ఎమ్మెయి
5. అత్యుగ్రము
6. అట్లుండు

ఆ) క్రింది వానిలో **నాల్గింటికి** విగ్రహవాక్యములు వ్రాసి, ఏ సమాసములో తెల్పండి. (4×1=4)

1. సాధుజనులు
2. కోపానలము
3. అనేకము
4. మానావమానములు
5. దశశిరములు
6. పుణ్యాత్ములు

ఇ) క్రింది పద్యములలో **ఒక** పద్యంలో గల అలంకారాన్ని గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **(1×4=4)**

1. రాజునకు విజయ మూలము
   రాజిత మంత్రంబు సుస్థిరంబుగ దానిన్
   రాజాన్వయ! రక్షింతె ధ
   రాజనులకుఁ గర్ణగోచరము గాకుండగన్.
2. వాహనంబు నెక్కవచ్చి భయంబున
   వడఁకి నేలఁబడ్డ వనజగుర్భుఁ
   గమచి కొని మరాళకము వాటెఁ జెందమ్మిఁ
   గఱచి కొని రయమునఁ బఱచినట్లు.

ఈ) క్రింది పద్య పాదాలలో **ఒక** దానికి గణవిభజన చేసి, యతిని గుర్తించి అది ఏ పద్య పాదమో తెల్పండి. **(1×4=4)**

1. "బండారముల యందు బరమ విశ్వాసుల
   భక్తుల దక్షుల బంచితయ్య".
2. " పుత్రులు పౌత్రులు భ్రాతలు
   మిత్రులనరు రాజు లాజ్ఞ మిగిలిన చోటన్".